www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 24 | ఏప్రిల్ | 2025 పేజీలు 7

## కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ముగిసిన తుది అంకం

-గెజిట్ జారీ చేసిన రాష్ట్ర గవర్నర్
-హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు
-ఎమ్మెల్యే కూనంనేనికి అభినందనల వెల్లువ



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి తుది అంకానికి చేరింది. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మానం చేసిన చేసింది. ఈ తీర్మానంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీచేశారు. గెజిట్

మిగతా 2లో..

# మతోన్మాద ఉగ్రవాదాన్ని ఖండించండి




-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
-ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సిపిఐ నివాళి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : భారతదేశంలో మతోన్మాద ఉగ్రవాదాన్ని ముక్త కంఠంతో ఖండించాలని సిపిఐ ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం కొత్త బస్టాండ్ సెంటర్‌లో జమ్ము కశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ర్యాలీని

మిగతా 2లో..

# భూ భారతి అమలు సంచలనాత్మక నిర్ణయం



-ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు
-తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో భూ భారతి చట్టం అమలు సంచలనాత్మక నిర్ణయమని సొంత భూమి ఉండి భూమి హక్కులు

మిగతా 2లో..

# తాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు



-ప్రతి ఆవాసానికి త్రాగునీటి సరఫరా జరగాలి
-ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రజలు సహకరించాలి
-సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణంపై అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రీడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల

మిగతా 2లో..




# మతోన్మాద ఉగ్రవాదాన్ని ఖండించండి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలో రోజు రోజుకు మత విద్వేషాలు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా మన దేశంలో మత ఉన్మాదం పెట్రేగిపోతుందన్నారు. మతం పేరుతో జరిగే ఏ ఉన్మాదానైనా సరే వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. అది ఇస్లామిక్ ఉగ్రవాదమైనా, హిందూ మతోన్మాదమైనా, క్రిస్టియన్ మారణకాండైనా కమ్యూనిస్టులుగా తాము ఖచ్చితంగా వ్యతిరేకిస్తామన్నారు. సిపిఐ ఏ మతానికి వ్యతిరేకం కాదని మతం పేరుతో జరిగే ఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకమన్నారు. 2019 సంవత్సరంలో పుల్వామాలో జరిగిన దాడికి సంబంధించి ఆధారాలు కనిపెట్టకపోవడం కేంద్ర ప్రభుత్వ చేతకానితనం కనపడుతుందన్నారు. ఆ ఘటనకు సంబంధించి ఇంత వరకు బాధ్యులు ఎవరనేది, సంస్థ ఏది అనేది కూడా తేల్చలేకపోవడం దురదృష్టకరమన్నారు. మతం పేరుతో దేశంలో అమాయకులను చంపుతుంటే వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయాలకు మతాన్ని పులమటం, ఎన్నికల సమయంలో కొన్ని మతాలను ఉద్దేశించి ప్రసంగం చేయడం కారణంగా మత ఉన్మాదం పెరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. పరమత సహనాన్ని పాటించే భారతదేశంలో మతాల పేరుతో ఉన్మాదాలు జరగడం ఏమాత్రం సమాంజసం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మతోన్మాదులపై చర్యలు



తీసుకోవాలన్నారు. బిజెపి నాయకులు, ఎంపిలు, మంత్రులు మతోన్మాదాన్ని రేకేత్తించేలా మాట్లాడటం కూడా నిషేధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాడిలో మరణించిన అమరవీరులకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా సమితి తరుపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, మాలకొండయ్య, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి అమలు సంచలనాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)



పొందక ఇబ్బందులు పడుతున్న రైతులకు భూ భారతి ఒక వరమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఏలువారిగూడెంలో రూ. 22 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ధరణి పేరుతో కోట్ల రూపాయల విలువైన భూములను కొల్లగొట్టారని మంత్రి ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ భారతి చట్టం అమలు ఒక సంచలనాత్మక నిర్ణయమన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు తమ భూమి సమస్యలు ఏమైనా ఉంటే భూ భారతి ఆర్‌వోఆర్ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు. రెవెన్యూ అధికారుల సలహాలు, సూచనలు తీసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఎన్ని ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో పాలేరు నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు, సిసి డ్రైన్లు, నూతన గ్రామ పంచాయతీ భవనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డిపివో ఆశాలత, డిఎల్‌పివో రాంబాబు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ యుగంధర్, ఇరిగేషన్ ఎస్‌ఈ ఎం. వెంకటేశ్వర్లు, మండల స్పెషల్ ఆఫీసర్ పుల్లారావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ అధ్యక్షులు రామసహాయం నరేష్ రెడ్డి, మద్దినేని బేబిస్వర్ణకుమారి, బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, దేవరం దేవేందర్‌రెడ్డి,ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ఎంపివో సూర్యనారాయణ, ఏవో సీతారామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్



ప్రజాపక్షం/ మధిర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న భూభారతి ఆర్వోఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. బుధవారం స్థానిక క్లబ్ కాంపెక్స్ కళ్యాణ మండపం నందు భూ భారతి కొత్త ఆర్వోఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఆర్‌డిఓ నర్సింహారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారమవుతాయని అన్నారు. భూమి ఎక్కడ ఉంది, కొలతలు ఆధునాతన జిపిఎస్ ప్రక్రియతో మరోసారి సర్వే చేపట్టి కొలతలు , హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆతర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే తహశీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియను పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్డడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. అదే విధంగా భూ చట్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఆర్‌డిఓ జి. నర్సింహారావు మాట్లాడుతూ భూ భారతి కొత్త ఆర్ ఆర్ చట్టంపై,చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామా క్రమబద్ధీకరణ, మ్యూటేషన్, భూదార్‌కార్డు, గ్రామరెవెన్యూ రికార్డు ఖాతాలు, సమర్ధ అధికారి అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాబు, ఎడిఎ విజయ్‌చంద్ర, మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షితులు, మున్సిపల్ కమీసణర్ సంపత్‌కుమార్, మధిర ఎఎంసి ఛైర్మన్ నర్సింహారావు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిని ఖండించిన టిజిఈజెఏసి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని పిరికిపంద చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిజిఈజెఏసి ఛైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన వారికి సంతాప సూచికంగా టిజిఈజెఏసి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదుల దాడులు పిరికిపంద చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజివోస్ కార్యదర్శి



మోదుగు వేలాద్రి, టిఎన్‌జీవోస్ జిల్లా కార్యవర్గం, టిజివో జిల్లా కార్యవర్గం, టిజిఈజెఏసి మహిళా విభాగం పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ముగిసిన తుది అంకం

(మొదటిపేజీ తరువాయి)

జారీతో దాదాపు కొర్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లే, త్వరలో ప్రభుత్వం నుంచి జివో జారీ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై గెజిట్ జారీ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డికి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్కు, ఇతర అధికారులకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుకు యెనలేని కృషి చేసిన కూనంనేని సాంబశివరావు కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

# తాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఫాలోఅప్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగునీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్‌భగీరథ ద్వారా ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని దీనికి అనుబంధంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలన్నారు. అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలన్నారు. త్రాగునీటి సరఫరా, సమయపాలనగా ఇచ్చేవిధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్‌మెంట్స్, వ్యాపార సముదాయాలు, ఇంటి పక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పరిధిలో వార్డు ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపర్చవచ్చునన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి : ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్ లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ, కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని, దీనిని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, దేవరగట్ల రాంబాబు, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము పాల్గొన్నారు.

# భరతనాట్యం ప్రారంభిక, భూషణ్ పరీక్షలు





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : శాస్త్రీయ నృత్యం భరతనాట్యం నేర్చుకుంటున్న చిన్నారులకు ఛండీగఢ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నృత్యశాస్త్రంలో ప్రారంభిక, భూషణ్ విభాగాల్లో వార్షిక పరీక్షలను బుధవారం నిర్వహించారు. ఖమ్మం నగరంలోని త్రీటౌన్‌లో గల వండర్ కిడ్స్ పాఠశాలలో ఏపిలోని ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ భరతనాట్యం కళాకారుడు ప్రతిమ, సునీల్ నేతృత్వంలో ఖమ్మం అభినయ రుద్ర నాట్యాలయ చిన్నారులకు వార్షిక పరీక్ష ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఈ పరీక్షలకు పర్యవేక్షకులుగా వచ్చిన ప్రతిమ భరతనాట్యంలో మాస్టర్ పిహెచ్‌డి పూర్తి చేశారు. ఛండీగఢ్ యూనివర్సిటీ తరుపున చిన్నారులకు ఈ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పర్యవేక్షకురాలు ప్రతిమను, అభినయ రుద్ర నాట్యాలయ గురువు ఫణిల్ ను నాట్య విద్యార్థులు సత్కరించారు.

# ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల సాధనకై టిజిఇజెఎసి ఆధ్వర్యంలో ఈనెల 25న జరిగే ఉద్యోగుల సదస్సులో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. బుధవారం కృషి భవన్‌లో పెన్షనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగే ఉద్యోగ సదస్సు పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఐదు విడతల పెండింగ్ కరువు భత్యం విడుదల చేయాలని, 50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు మంజూరు చేయాలని, నగదు రహిత హెల్త్ స్కీం సత్వరం అమలు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని టిజిఇజెఎసి ఖమ్మం జిల్లా నాయకులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్‌బాబు, పమిడిమఱ్రి వీరభద్రరావు, వెంకటేశ్వర్లు, పివిఆర్‌కె ప్రసాదరావు, బోజడ్ల కృష్ణకుమారి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థులు నిత్యావసరాల వితరణ




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అనాథ, వృద్ధాశ్రమాలను సందర్శించి వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను వితరణగా అందించారు. పొన్నెకల్‌లోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24న జరిగే జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్ట్, శ్రీచైతన్య ఉత్సవ్ 25లో సామాజిక సేవ అనే అంశంలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎనిమిది అనాథ, వృద్ధాశ్రమాలను బుధవారం విద్యార్థులు సందర్శించి వారికి కావాల్సిన నిత్యావసరాలను వితరణ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డా॥ మురళికృష్ణ తెలిపారు. బ్యాంక్ కాలనీలోని ఈశ్వరమ్మ ప్రశాంతి సదన్, జీవన సంధ్య, భవ్యశ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ , దాసరి నాగయ్య ఓల్డ్ ఏజ్ హోమ్, మధర్ థెరిసా ఆశ్రమం, నేనున్నాను ఫౌండేషన్‌ని విద్యార్థులు సందర్శించారు. ఆయా ఆశ్రయాల్లో ఉన్న 500 మంది అనాథ, వృద్ధులకు కావాల్సిన నిత్యావసర వస్తువులు అందించారు.ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలోని స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందన్నారు. కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందించారు. అనాథ, వృద్ధాశ్రమంలో ఉన్న వారికి సాయం చేయడం ద్వారా సమాజంలో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు వీలు కలగడంతో పాటు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై మమకారం ఏర్పడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యార్థులు చదువుల్లోనే కాకుండా సమాజంలో అన్ని రంగాల్లో ముందుండేలా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులచే నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా॥ సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా॥ రాజేష్, డిప్లొమా ఇంచార్జ్ కృష్ణప్రసాద్, ఏవో వైశాలి, వివిధ విభాగాల అధిపతులు డా॥ చిరంజీవి, డా॥ హరిప్రసాద్, శ్రీకుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే జియంని కలిసిన ఎంపి

-ధంసలాపురం ఆర్‌యుబి నిర్మాణానికి వినతి



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ధంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం, భూ సేకరణకు నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి రైల్వే జియం ను కోరారు. ఇటీవల ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే అధికారులతో కలిసి ధంసలాపురం అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. రైల్వే అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి గతంలో సర్వే పూర్తయినప్పటికీ భూ సేకరణకు నిధులు మంజూరు చేయకపోవడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం జరగలేదు. దీనితో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి గుర్తించారు. బుధవారం సికింద్రాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే జియం ను కలిసి భూ సేకరణకు నిధులు మంజూరు చేసి ఆర్‌యుబి నిర్మాణం చేపట్టాలని ఎంపి వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన రైల్వే జియం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గతంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని, ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం, డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్లే మార్గంలో గాంధీనగర్ స్టేషన్‌లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జియం ను ఎంపి కోరారు. డోర్నకల్, మిర్యాలగూడెం, డోర్నకల్, గద్వాల రైల్వేలైన్ అలైన్‌మెంట్ మార్చి డోర్నకల్, వెన్నారం, మరిపెడ, మోతె ద్వారా ప్రతిపాదించిన లైన్ పై చర్చించారు.

# ఇద్దరు సిపిఐ సానుభూతిపరులు మృతి





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ముత్తగూడెం, వరంగల్‌క్రాస్‌రోడ్‌కు చెందిన సిపిఐ పార్టీ సానుభూతిపరులు ఎస్కే యాకుబ్‌పాషా(27), జూసెట్టి వెంకటేశ్వర్లు(55) అనారోగ్యంతో బుధవారం ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందిర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, ఐఎఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్‌పాషా, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్‌తేజ్, రెబ్బగొండ్ల గోపి, ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్, గ్రామ నాయకులు దొంతగాని రాజగౌడ్, వెంపటి నరసింహారావు పాల్గొన్నారు.

# ఐఏఎల్ నగర అధ్యక్షునిగా జివి లక్ష్మినారాయణ ఎన్నిక





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మం నగర అధ్యక్షునిగా జివి లక్ష్మి నారాయణ ఎన్నికయ్యారు. బుధవారం ఖమ్మం నగరంలోని సూర్యతేజ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ తో పాటు జిల్లాలో వివిధ బార్ అసోసియేషన్‌లో జరిగిన ఎన్నికల్లో ఐఏఎల్ తరుపున గెలిచిన సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఐఏఎల్ ఖమ్మం నగర కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షునిగా జివి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ముమ్మడి సతీష్ ఎన్నికయ్యారు. వీరితో పాటు ఆఫీస్‌బేరర్స్‌గా ఎండి ఫర్వేజ్, ఆర్‌ఎన్ నారాయణస్వామి, రామ్మూర్తి రెడ్డయ్య, శివకుమారి, ఎస్. రాంబాబు, కోటేశ్వరరావు, టి. మధు, కె. మన్మథరావు, కె. మల్లేష్, బి. నాగేశ్వరరావు లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన జివి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఐఏఎల్ తరుపున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ ఖమ్మంజిల్లా అధ్యక్షులు షేక్ లతీఫ్, గౌరవాధ్యక్షులు పారుపల్లి అమర్‌చంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, షేక్ నస్రీన్‌పాల్గొన్నారు.

# టిపిబివోస్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని సుడా జెపివో ఇటికాల భాస్కర్ సంకలనం చేసిన టిపిబివోస్ హ్యాండ్‌బుక్‌ను సుడా వైస్ ఛైర్మన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం ఆవిష్కరించారు. కొత్తగా టిజిపిఎస్‌సి ద్వారా ఉద్యోగంలో చేరిన టౌన్ ప్లానింగ్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ విధులపై ప్రాథమిక విషయ పరిజ్ఞానం అందించడం కోసం ఈ పుస్తకాన్ని వివిధ జీవోలను క్రోడీకరించి సంకలనం చేయడం జరిగిందని ఇటికాల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని రచించిన ఇటికాల భాస్కర్‌ను కమిషనర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ సిపివో రాజ్‌కుమార్, ఏసిపి వసుంధర, ఏపివో ఖాదర్, టిపిఎస్ నరేష్ పాల్గొన్నారు.

# ఆడపిల్ల విద్యతో అక్షరాస్యత మెరుగుపడుతుంది



ప్రజాపక్షం/కొణిజర్ల : ఆడపిల్ల చదివితే అక్షరాస్యత మెరుగునపడి కుటుంబాలకు ఆర్థికపరమైన సంబందాలు మెరుగుపడతాయని చైల్డ్ డవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం ఉషారాణి అన్నారు. మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మండల పరిదిలోని మల్లుపల్లిలో ఆడపిల్లకు జన్మనిచ్చిన సాయికుమార్, నవ్య దంపతులను బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితోపాటు పాప అమ్మమ్మ, తాతయ్యలు దొడ్డపునేని సురేష్, నిర్మలను కూడా ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్ బాక్సుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఉషారాణి మాట్లాడుతు ఆడపిల్లల సంఖ్య రోజురోజుకు తగ్గుకుంటు పోతుందని ఇది దేశానికి, రాష్ట్రానికి మంచిది కాదని ప్రస్తుతం ఆడపిల్లల అవసరం ఎంతో ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఆడపిల్లల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్‌ఎం ఆశా, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

# పిఎస్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎస్‌ఆర్ ట్రస్ట్ (పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి) ఆధ్వర్యంలో విద్యార్థుల మంచినీటి సౌకర్యార్థం మిని వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, నారపాటి రవి, మేళ్లచెర్వు రవి, యువజన సంఘం సభ్యులు రెబ్బగొండ్ల గోపి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అజ్మీరా అశోక్‌నాయక్, మండల నాయకులు వెంపటి వెంకన్న, అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# వనజీవి కుటుంబానికి నామ ఆర్థికసాయం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని రెడ్డిపల్లికి చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి చెందిన విషయం విధితమే..కాగా ఆయన కుటుంబానికి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆర్థికసాయం చేశారు. ఆ నగదును బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు కుటుంబ సభ్యులకు బుధవారం ఇంటివద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు బానోత్ కృష్ణ, రాజా, శీలం రవికుమార్, ఏపూరి తరుణ్, మేకల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను ఘనంగా జరపాలి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. బుధవారం వన్‌టౌన్ ఏరియా 19వ డివిజన్‌లో శాఖ కార్యదర్శుల ముఖ్య కార్యకర్తల సమావేశం వన్‌టౌన్ కార్యదర్శి వై. యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌కె జానిమియా మాట్లాడుతూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వాడ వాడలా ఎర్ర జెండా రెపరెపలాడాలన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు, త్యాగాలు చేసి ప్రజలకు అనేక హక్కులు సాధించిపెట్టిందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ వర్గాలకు దేశంలోని వనరులు, సంపదను కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతుందన్నారు. నిరుద్యోగం పెరుగుతున్న, ధరలు పెరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య



వంతం చేయడం ద్వారా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించి పాలకుల విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు మాడుగుల నాగేశ్వర రావు, మాలకొండయ్య, డివిజన్ కార్యదర్శులు మెంటెం రవి, కారం సామెలు, భూపాల్‌రెడ్డి, ముత్తారపు రవి, కృష్ణ, వన్‌టౌన్ ఎన్‌ఎఫ్‌ఐ డబ్ల్యూ కార్యదర్శి నాగమణి, సరోజినమ్మ, నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, వెంకటరమణ, రవి, సాధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబురాలకు తోటమల్ల సురేష్‌కు ఆహ్వానం



ప్రజాపక్షం/భద్రాచలం : పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు తోటమల్ల సురేష్ బాబు కు ప్రపంచ తెలుగు సాహితీ సంబురాలకు రావాలంటూ ఆహ్వానం అందింది. ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మే 10,11 తేదీల్లో ఏపిలో ఏలూరులో నిర్వహించనున్న ప్రపంచ సాహితి సంబురాల్లో పాల్గొనాలని అంతర్జాతీయ చైర్మన్, ఏపి ఉగాది పురస్కార్ అవార్డ్ గ్రహీత డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి, భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా.టి పార్థసారధిలు ఈ మేరకు ఆహ్వాన పత్రం పంపించారు. సాహితీ పట్టాభిషేక ఉత్సవములు, ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, కళాప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు ఉటాయని, ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డులు కైవసం చేసుకోనున్నాయని నిర్వాహకులు తెలిపారు. చర్ల మండల పరిధిలోని తేగడ హైస్కూల్‌లో ఫిజిక్స్ టీచర్‌గా పనిచేస్తూ ఇప్పటికే పలు రంగాల్లో అనేక అవార్డులు సొంతం చేసుకున్న సురేష్‌బాబుకు ఆహ్వానం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సదస్సులో పాల్గొని తన కవితా గళాన్ని వినిపిస్తానని, తనకు అహ్వానం పంపిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, నోటు పుస్తకాల అందజేత

ప్రజాపక్షం/సుజాతనగర్: విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి అని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రోగ్రెస్ కార్డులు నోటిఫికేషన్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి తాపం తీవ్రంగా ఉన్నదని, పిల్లలను ఎండలో బయటికి పంపకుండా నీడ పట్టునే ఉంచాలని, ఎండాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సమయమును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా ఆంగ్లము తెలుగు గణితములలో మెలకువలను నేర్చుకోవాలని, కేవలం సాయంత్రం పూట మాత్రమే నీడ పట్టున ఆడుకునే ఆటలు మాత్రమే ఆడుకోవాలని, తల్లిదండ్రులు అందరూ ఈ విధంగా పిల్లలనుఅటు ఎండ బారి నుండి సంరక్షించడమే కాకుండా, ఇటు సమయం సద్వినియోగపరచుకున్నట్లుగా వారి చదువు విషయంలో కూడా, అటు భద్రతను ఇటు బాధ్యతను వహించాలని, ఐదు సంవత్సరాలు నిండిన బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని, ప్రభుత్వ బడులలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు అన్నిటినీ సద్వినియోగం చేసు



కోవాలని తెలిపారు. ఆఖరి రోజు పని దినాన నిమ్మల గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, పాఠశాల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేయించి, విద్యార్థుల ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు తెలియపరచి, ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.ఈ సంవత్సరం నుండి ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న ఉచిత నోటు పుస్తకాలను విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి శాంత కుమారి, పాఠశాల సిబ్బంది రజిత, లావణ్య, నరేష్, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ప్రజాపక్షం/కొణిజర్ల : ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి సిహెచ్ వీరాస్వామి, ఎం ప్రసాదరావు అన్నారు. ఈనెల 25న తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు నూతన కలెక్టరేట్ నుంచి టిఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ 6 గంటలనుంచి ఫంక్షన్ హాల్ నందదు ఉద్యోగుల నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని పేర్కొన్నారు. జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటాలని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను విడుదల చేయాలని జూలై 2023 నుంచి పీఆర్సీ చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్‌యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 25 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు ఈనెల 25 నుంచి 27 వరకు భద్రాచలందాసు కళాక్షేత్రంలో జరుగుతాయని ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. బుధవారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో




రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఖమ్మంజిల్లా కార్యదర్శి ప్రవీణ్ , జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ లు మాట్లాడుతూ 2002 తర్వాత ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర మహాసభలకు 33 జిల్లాల నుంచి, 10 రాష్ట్ర యూనివర్సిటీలు, ఆరు సెంట్రల్ యూనివర్సిటీల నుంచి 600 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. 25న ఉదయం 11 గంటలకు జెడ్పి సెంటర్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని అనంతరం భద్రాచలందాసు కళాక్షేత్రంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో ఎస్‌ఎఫ్‌ఐ ఆలిండియా అధ్యక్షులు విపి సాను, సినీ నటుడు మాదాల రవి, ఆహ్వాన సంఘం చైర్మన్ మువ్వా శ్రీనివాసరావు, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టి. నాగరాజు పాల్గొంటారన్నారు. ఈ మహాసభలలో విద్యారంగ సమస్యలు, అభివృద్ధికి భవిష్యత్తు పోరాటాలకు సంబంధించి పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శనకు ఖమ్మంజిల్లా విద్యార్థి లోకం కదిలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, లోకేష్, త్రినాథ్, సుశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

ప్రజాపక్షం/ మధిర : ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. మధిర మండలం రాయపట్నం గ్రామంలో బుధవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని, మోసపూరితంగా అమలు కాని వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు బిఆర్ఎస్‌ను గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ సారధ్యంలో జరిగే బిఆర్ఎస్ రజ



తోత్సవ బహిరంగ సభకు అధికసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర రావు, నాయకులు చావా వేణు, తిమోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల ఫలితాల్లో సింగరేణి విజయ దుందుభి

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : ఇంటర్ విద్యార్థిని హాసిని 992 మార్కులతో సరికొత్త రికార్డు రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు అభినందనలు తెలిపిన సింగరేణి చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరాం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెం లోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.07 సాధించి తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూనియర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్ర స్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బైపి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పీ.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నస్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

**చైర్మన్ అభినందనలు...**

సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత



కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థ చైర్మన్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డైరెక్టర్ పి.పి.పా కె.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సుల పరిశీలన

ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలంలోని బుద్ధారం, గువ్వలగూడెం గ్రామాలలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులను జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నోడల్ అధికారి యం.రాజేశ్వరి తనిఖీ చేశారు. దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తుల నమోదు ను పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి వారి ఏ సమస్యల పై దరఖాస్తులు అందిస్తున్నారో సమస్యల గురించి అడిగి



తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో గువ్వలగూడెం లో 63, బుద్ధారం గ్రామంలో 69 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమలో తహశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, అల్లం రవి, వ్యవసాయ విస్తీర్ణాధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/ మధిర :** ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలిపారు. మధిర మండలం దెందుకూరుగ్రామంలో బుధవారం జరిగిన మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. దెందుకూరు గ్రామంలోని షేక్. సుహానా షమీర్ దంపతులకు 29మార్చి 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి వారి ఇంటి వద్ద తల్లిదండ్రులతో పాటు కుటుంబసభ్యులను కలిసి స్విట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడటం జరుగుతుందని అన్నారు. ఆడ పిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి ఆ తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షే మ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, బిందు, సిడిపిఓ బాలత్రిపుర సుందరి, డ్రిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ సత్రిన్, తహశీల్దార్ రాంబాబు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి టివిఎల్ఎన్ శాస్త్రి, కార్యదర్శి బండి నాగేంద్రబాబు, అంగ న్వాడీలు, గ్రామదీపికలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రదాడిని కండిస్తున్నాం..

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నేటి నుంచి మామిడి రైతు బజార్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ వీధి వ్యాపారుల ప్రాంగణంలో నేటి నుంచి (గురువారం) సహజ సిద్ధంగా పండించిన మామిడి పండ్ల విక్రయ కేంద్రం మామిడి రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల ప్రకారం రోటరీ నగర్‌లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో సహజ సిద్ధంగా పండించే మామిడి పండ్ల రైతుల కోసం విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మామిడి రైతు బజార్ నందు రైతులు నేరుగా తమ మామిడి పండ్లను విక్రయించుకోవచ్చునని ఆయన తెలిపారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మామిడి రైతులను ప్రోత్సహించాలని కోరారు.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా రజతోత్ససభ

**-కెసిఆర్ పాలనే రావాలంటున్న ప్రజలు**
**-పెద్ద ఎత్తున తరలిరావాలి**
**-మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్**



**ప్రజాపక్షం/వైరా:** ఈ నెల27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఈ సభకు గ్రామగ్రామాన నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. బుధవారం వైరాలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఏ గ్రామానికి వెళ్లిన కెసిఆర్ అని ప్రజలు తపిస్తున్నారని అన్నారు. ఏప్రిల్27న ఉదయం 10గంటలకు గ్రామంలో టిఆర్ఎస్‌జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున బిఆర్ఎస్ సభ ఏర్పాట్లు జరుగుతన్నాయని, సభకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి వారి వంతు సహకారంగా విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, దిశా మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జున్ రావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు కిషోర్, పారుపల్లి నాగం, కామినేని శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, అయినాల కనకరత్నం, గుజ్జర్లపూడి దేవరాజు, షేక్ సైదదా, ఓంకార్, తోటకూర వీరబాబు యాదవ్ పాల్గొన్నారు.

# ఇందిరా డైరీతో మహిళల అభివృద్ధి





**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ఇందిరా మహిళా డైరీ ద్వారా ఎస్ఎస్‌జి మహిళా సంఘ సభ్యులు దినదినాభివృద్ధి చెందాలని అడిషన్ ఆర్‌డిఓ నూరుద్దీన్ తెలిపారు. దెందుకూరు గ్రామంలో స్కూల్ నందు బుధవారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డైరీ పాడిగేదెలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇందిరా డైరీ పథకంలో సభ్యత్వం వాటా ధనం చెల్లించిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసి సభ్యులందరికి సబ్సిడి ద్వారా పాడిగేదెలు ఇప్పించి తద్వారా పాలను అమ్ముకుని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మధిర నియోజకవర్గంలో డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క ప్రత్యేకమైన దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం నుండి రెండు పాడిగేదెలు ఇవ్వటం జరుగుతోందని, ఒక్కొక్క యూనిట్ విలువ రూ.2లక్షలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళా లక్షాధికారులు కావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా మహిళా డైరీ ఎపిఎం జంగం లక్ష్మణరావు, మధిర మండల ఎపిఎం మామిళ్ళ శ్రీనివాసరావు, ఇందిరా మహిళా డైరీ అధ్యక్షురాలు కంటిపూడి అన్నపూర్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, గ్రామపెద్దలు, సెర్ప్ సిబ్బంది, సిసిలు, మహిళలు పాల్గొన్నారు.

# పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు అందించాలి

**ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**







**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలను వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందించామని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ పేర్కొన్నారు. వైరాలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఫిషరీస్ కాలనీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.12వేలు విలువైన మైక్‌సెట్‌ను బుధవారం పాఠశాలకు అందించారు. జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు చొరవతో ఆర్థిక సహాయంతో పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా మండలంలో మౌళిక సదుపాయాలను ధాతల ద్వారా క్లబ్ ద్వారా అందిచంఆమని తెలిపారు. మండలంలో పాఠశాలలకు పర్మినెంట్ ప్రాజెక్టులుగా బోర్లను అదేవిధంగా మండలంలో అనేక పాఠశాలలకు డిజిటల్ టివిలను అందించామని తెలిపారు. పాఠశాలలకు బెంచీలు, టాయిలెట్స్ రూమ్స్ ఆట వస్తువులు అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలు పిల్లలకి డ్రస్సులు వంట సామాగ్రిని అందించామని తెలిపారు. బ్రాహ్మణపలి అగ్రహారంలో స్థానికుల చొరవతో రూ.50వేలు విలువైన మంచినీటి బోర్‌లను పర్మినెంట్ ప్రాజెక్ట్‌గా చేపట్టామని తెలిపారు. పాఠశాల పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులతోనే నవ సమాజ నిర్మాణం సిద్ధిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు భావిభారత పౌరులను తీర్చిదిద్దుతూ నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న కృషి అజరామరంగా నిలిచిపోతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నర్సింహారావు అతిధులను ఘనంగా సన్మానించి మాట్లాడుతూ వైరా లయన్స్‌క్లబ్ చేపడుతున్న అనేక కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేస్తూ కొనియాడారు. వైరాలో లయన్స్ కంటి హాస్పిటల్ ద్వారా అనేక మంది పేదలకు నిరుపేదలకు కంటిచూపులు ప్రసాదించిన ఘనత వైరా లయన్స్‌క్లబ్‌కు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు, ఏపిపిసి చైర్మన్ రజిని, అంగన్‌వాడీ ఫాతిమా, ఉపాధ్యాయులు, బి.రామకృష్ణ, పోటు మధుసూదన్‌రావు, పాఠశాల సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కొండవనమాలలో కంఠమహేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ





**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని కొండవనమాలలో బాలాజీ ఎస్టేట్ అదినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం అయిన కంఠమహేశ్వరుడి విగ్రహప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. వేద పండితులు మంత్రోఛ్చారణలతో విగ్రహప్రతిష్ట జరిగింది. ఉదయాన్నే భక్తులు విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ప్రారంబించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని రాందాస్ నాయక్ ప్రారంబించారు. కొండవనమాలతో పాటు చట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈసందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతు సబ్బండ వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహామనిషి సర్ధార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి తనకంటు సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, దయాకర్‌రెడ్డి, అమరగాని వెంకన్న గౌడ్, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ కేసగాని రాజశేఖర్‌రెడ్డి, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గా ప్రసాద్‌గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగాని రమేష్ యాదవ్, సంఘం పెద్దలు పెద్ద గొల్ల జానబోయిన మల్లయ్య, గోసు సాయిబాబాబు, బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ, బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్‌చార్జ్ పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.